క్లుప్తంగా

ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి


హెల్మెట్లు పంపిణీ చేస్తున్న ఎస్పీ శబరీశ్

ఎస్ఎస్‌తాడ్వాయి: ప్రతీ ఒక్క ద్విచక్రవాహనాదారుడు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీశ్ అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని జర్నలిస్టులకు హెల్మెట్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమస్యలను వెలికి తీసి ప్రభుత్వానికి ప్రజలకు వారిధిగా పని చేసే జర్నలిస్టుల పాత్ర చాలా గొప్పదన్నారు. ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రతికల ద్వారా ప్రచురించి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో పస్రా సీఐ రవీందర్ ఉన్నారు.

కమిటీ ఎన్నిక

కాళేశ్వరం: మహదేవపూర్ మండలంలోని బెగుళూర్‌లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో నూతన కమిటీ శనివారం నియమించారు. అధ్యక్షుడిగా కొయ్యల సారయ్య, ఉపాధ్యక్షులుగా కొయ్యల శ్రీను, కార్యదర్శిగా మంద ముత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా కొయ్యల రాము, కోశాధికారిగా మహేశ్, ప్రచార కార్యదర్శిగా కొయ్యల సదానందాన్ని ఎన్నుకున్నారు.

చెక్కుల పంపిణీ

ఏటూరునాగారం : అనారోగ్య సమస్యతో ప్రైవేట్ ఆస్పత్రిలో చేరి చికిత్స చేయించుకున్న బాధితులకు సీఎం సహాయ నిధి నుంచి చెక్కులను అందజేసినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిటమట రఘు తెలిపారు. శనివారం స్థానిక బస్టాండ్ ఆవరణలో చెక్కులను బాధితులకు అందజేశారు. జాడిసమ్మయ్య, దొడ పెద్ద వెంకటయ్య, సాదారి రాజీవ్‌మోక్ష, కర్నె బుచ్చమ్మ, అట్టి పెంటమ్మ, బందెల రవి, షైక్ ఆర్షియా, జాడి యాదమ్మలకు చెక్కులను అందజేశామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, గుడ్ల దేవేందర్, వావిలాల ఎల్లయ్య, ఖలీల్ పాల్గొన్నారు.

జ్యోతిర్మయిని ఆదర్శంగా తీసుకోవాలి


జ్యోతిర్మయిని సన్మానిస్తున్న కల్యాణి

ఏటూరునాగారం: ఇటీవల రొయ్యూర్‌కు చెందిన సాదారి జ్యోతిర్మయిని తోటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగ కల్యాణి అన్నారు. రామయ్య కుమారి కుమార్తె బీపీఈడీలో స్టేట్ 1 ర్యాంక్ రావడంతో ఆమెను కల్యాణి సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పేద కుటుంబం నుంచి జ్యోతిర్మయి ఫస్ట్‌ర్యాంక్ రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ ఉన్నత స్థాయిలో ఉద్యోగం రావాలని ఆమె కోరారు.

ఆర్థికసాయం

మంగపేట: మండల కేంద్రం పరిధిలోని పాదుమూరుకు చెందిన బద్ది పాపారావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బాధిత కుటుంబానికి వాడబలిజ జిల్లా అధికార ప్రతినిధి కలాల రాంబాబు 50 కిలోల బియ్యం, రూ 1,000 నగదును ఆర్థికసాయంగా శనివారం అందజేశారు.

అర్హులందరికీ ఇళ్లు ఇవ్వాలి

వెంకటాపురం(కె): మండలంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని టీడీపీ మండల అధ్యక్షుడు తాళ్లూరి లక్ష్మణరావు శనివారం ఒక ప్రకటనలో కోరారు. మండలంలో ఇందిరమ్మ ఇల్లు లేనివారికి ఇవ్వకుండా కాంగ్రెస్ కార్యకర్తలకే మాత్రమే ఇచ్చారని ఆయన ఆరోపించారు. నిరుపేద కుటుంబాలకు ఇల్లు రాలేదని వాపోయారు. ఇల్లు మంజూరు చేయాలని లేనిపక్షంలో పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

భూపాలపల్లి అర్బన్: యోగాసనాలు వేస్తున్న సింగరేణి అధికారులు



ఎడ్లపల్లి మోడల్ స్కూల్‌లో యోగా చేస్తున్న విద్యార్థులు



మహదేవపూర్‌లోని పార్కులో..



యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

- జిల్లా సీనియర్ సివిల్ జడ్జి నాగరాజు


భూపాలపల్లి అర్బన్: యోగాసనాలు వేస్తున్న జడ్జి నాగరాజు, న్యాయవాదులు

భూపాలపల్లి అర్బన్: నిత్య జీవితంలో యోగా ఒక భాగం అవ్వాలని, యోగాతో మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎ.నాగరాజు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించారు. జడ్జి నాగరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యోగా చేయడం వలన ఉద్యోగులకు పని ఒత్తిడి తగ్గుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అఖిల, ఏఓ అనితవాణి, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసచారి, శ్రావణ్‌రావు, న్యాయవాదులు సురేష్‌కుమార్, ఆనందరావు, కోర్టు సిబ్బంది, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

సింగరేణి ఆధ్వర్యంలో..

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం ఏరియా సింగరేణి మైన్స్ రెస్క్యూ స్టేషన్ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం రాజేశ్వర్‌రెడ్డి, సింగరేణి అధికారులు యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తుందన్నారు. ఉద్యోగులు తమ ఆరోగ్యంపై జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు సునీతరాజేశ్వర్‌రెడ్డి, అధికారులు క వీంద్ర, మారుతి, ప్రసాద్, రవికుమార్, మురళీమోహన్, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కాటారం: యోగాతో మానసిక ప్రశాంతత, సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని కాటారం డీఎస్పీ సూర్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ హై స్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. ప్రతీ రోజు యోగాను అలవాటు చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ధైర్యాన్ని పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్‌రావు, కరస్పాండెంట్ కార్తీక్‌రావు, ప్రిన్సిపాల్ కృషిత, యోగా సాధకులు పాల్గొన్నారు. అలాగే మండలంలో కేజీబీవీ పాఠశాలతో పాటు చింతకాని, మద్దులపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో, బీజేపీ కార్యాలయంలో అంతర్జాతీయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ చల్ల సునీత, బీజేపీ మండల అధ్యక్షుడు పాగె రంజిత్‌కుమార్, బీజేపీ నాయకులు బొమ్మన భాస్కర్‌రెడ్డి, దుర్గం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, జడలపేట ఉన్నత పాఠశాలలో, ప్రభుత్వ జూనియర్ కళాశాల, బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కొడెపాక రఘుపతి, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, ప్రధానోపాధ్యాయులు వాసంతి, ఉపాధ్యాయులు బుర్ర సదయ్య, నూకల లింగయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మల్హర్: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని కొయ్యూరు ఎస్సై నరేష్, తాడిచర్ల ఏఎమ్మార్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండలంలోని తాడిచర్ల ఏఎమ్మార్ కంపెనీ కార్యాలయం, ఎడ్లపల్లి మోడల్ స్కూల్ పాఠశాలలో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, విద్యార్థులు, యువకులు యోగాసనాలు వేశారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పూర్ణచందర్‌రావు, కంపెనీ సీనియర్ జనరల్ మేనేజర్ కేఎస్ఎన్ మూర్తి, మేనేజర్ శ్రీనివాస్, డీజీఎం రమేశ్, ఉద్యోగులు, కార్మికులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో, ఈజీఎస్ పని ప్రదేశాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మల్లేశ్, ఎస్సై అశోక్ మాట్లాడుతూ.. యోగా చేయడం వలన మానసిక ప్రశాంతత, జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కేంద్రంలోని సమీకృత మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని బాబా సాహెబ్ అంబేడ్కర్ పార్కులో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఎంపీడీఓ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యోగా ప్రతీ ఒక్కరి జీవితంలో భాగం చేసుకోవాలని పలువురు వివరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ రాణిబాయి, మాజీ జెడ్పీటీసీ అరుణ, రెవెన్యూ, ఆయుష్ సిబ్బంది నీలారపు శ్రీధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలతో పాటు, మండలంలోని వెంకట్రావుపల్లిలో యోగా డే కార్యక్రమాన్ని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చిదిరాల సుధాకర్, రమేశ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో కొనసాగిన యోగా డే కార్యక్రమానికి ఎస్సై సుధాకర్ హాజరై మాట్లాడారు. యోగా వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మన సొంతమన్నారు.


మొగుళ్లపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో..


టేకుమట్ల: మట్లాడుతున్న ఎస్సై సుధాకర్


మొగుళ్లపల్లి ఎంజేపీ పాఠశాలలో యోగా చేస్తున్న సీఐ మల్లేశ్, ఎస్సై అశోక్


కోర్కిశాలలోని మోడల్‌స్కూల్‌లో..



కాటారం: యోగా చేస్తున్న డీఎస్పీ


జడలపేట ఉన్నత పాఠశాలలో..


తాడిచర్ల ఏఎమ్మార్ కంపెనీలో..

పాదలను తొలగించాలి


స్తంభం చుట్టూ ఉన్న చెట్ల పొదలు

మొగుళ్లపల్లి: మండల కేంద్రంలోని రక్షాని వాడలో ట్రాన్స్‌ఫార్మర్, స్తంభం చుట్టూ చెట్ల పొదలు అల్లుకొనిఉన్నాయి. విద్యుత్ అధికారులు స్పందించి చెట్ల పొదలను తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ఇందిరమ్మ అమృతం ప్యాకెట్ల పంపిణీ


పంపిణీ చేస్తున్న ఉమామహేశ్వరి

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం పలుగులలోని అంగన్‌వాడీ–2 కేంద్రంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి రాధిక ఆదేశాల మేరకు టీచర్ ఉమామహేశ్వరి కిశోర బాలికలకు ఇందిరమ్మ అమృతం ప్యాకెట్లు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కిశోర బాలికలకు ఇందిరమ్మ అమృతం ప్యాకెట్లు రక్తహీనత రాకుండా ఉండడానికి ఉపయోగపడుతుందని తెలిపారు.

భూమి పూజ

కాటారం: ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జూలై 7న మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి తెలిపారు. ఈ మేరకు జెండా గద్దె నిర్మాణం కోసం ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి శనివారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ రుద్రారపు రామచంద్రం, నాయకులు చీపెల్లి చిన్నిసంతోష్, దేవేందర్, బెల్లంకొండ సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం అస్తవ్యస్తం


రోడ్డు వెంట ఉన్న పిచ్చి మొక్కలు


మట్టితో నిండిపోయిన సైడ్ కాల్వ

గణపురం: మండల కేంద్రంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉంది. ప్రధాన రహదారులు, కాలనీల వెంట ఉన్న డ్రైయిజీల్లో మురుగు పేరుకుపోయింది. సైడ్ కాల్వల వెంట శుభ్రపరచకుండా నెలలు గడుస్తుండడంతో పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. దీంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. కాగా, పారిశుద్ధ్యంపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. జిల్లా స్థాయి అధికారులు స్పందించి గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

తారు రోడ్డుకు మోక్షం


చల్లగరిగ–కోడవటంచ మధ్యలో నిర్మిస్తున్న రోడ్డు

సాక్షి ఎఫెక్ట్..

చిట్యాల: మండలంలోని చల్లగరిగ–కోడవటంచ గ్రామాల మధ్య ఉన్న రోడ్డు నిర్మాణానికి ఎనిమిది నెలల క్రితం కాంట్రాక్టర్ కంకర పోసి పనులను నిలిపేశాడు. దీంతో ఈనెల 13న 'తారురోడ్డుకు మోక్షమెప్పుడో' అనే శీర్షిక 'సాక్షి'లో ప్రచురితమైంది. ఈ మేరకు స్పందించిన కాంట్రాక్టర్ పనులను శనివారం ప్రారంభించి తారురోడ్డు వేశారు. దీంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- ఏఎస్పీ శివం ఉపాధ్యాయ

ఏటూరునాగారం : విద్యార్థులు, యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఏఎస్పీ శివం ఉపాధ్యాయ అన్నారు. శనివారం మండల కేంద్రంలో క్రాస్‌రోడ్డు క్రీడామైదానంలో అభయమిత్ర కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీవితంలో విద్యార్థి దశ అత్యంత కీలకం అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మత్తుమందులు, అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండే విధంగా పల్లె పల్లెలో అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. అన్ని వర్గాల ప్రజలు పోలీసులకు సహకరించి డ్రగ్స్ రహిత జిల్లాగా మనం పేరుతెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఏపీఓ వసంతరావు, సీఐ శ్రీనివాస్, ఎస్సై రాజ్‌కుమార్, పాల్గొన్నారు.

ములుగు రూరల్ : మత్తుపదార్థాల నియంత్రణపై ప్రతీ ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని డీఎస్పీ రవీందర్ అన్నారు. శనివారం యాంటి డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా స్థానిక సన్ రైజర్స్ పాఠశాలతో పాటు జాకారం సోషల్ వెల్ఫేర్ పాఠశాల, జంగాలపల్లి బ్రాహ్మణి పాఠశాల, సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సీఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ల వారీగా సర్టిఫికెట్లు జారీ చేయాలి

కాళేశ్వరం: ఎస్సీ వర్గీకరణ జరిగిన రిజర్వేషనన్ల వారీగా సర్టిఫికెట్లు జారీ చేయాలని మహదేవపూర్ మండలం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్‌మాదిగ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రిజర్వేషన్ల వారీగా గ్రూపులుగా ఏర్పాటు చేసి విద్యార్థులు నష్టపోకుండా సర్టిఫికెట్లు మంజూరు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీఓ విడుదల చేసినప్పటికీ అధికారికంగా ఇప్పటివరకు తహసీల్దార్ కార్యాలయంలో గ్రూప్‌ల వారీగా ఎస్సీలకు కులం సర్టిఫికెట్లు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులు నష్టపోకుండా ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే జీఓను ఇంప్లిమెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

జయశంకర్‌సార్‌కు ఘన నివాళి


భూపాలపల్లి అర్బన్: జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు

భూపాలపల్లి అర్బన్: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్‌సార్ కొత్తపల్లి జయశంకర్‌సార్ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అధి కారులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించా రు. తెలంగాణ ఏర్పాటుకు జయశంకర్ పాత్రను గు ర్తు చేశారు. కౌన్సిలర్లు, మునిసిపాలిటీ అధికారులు సునీల్, సిబ్బంది పాల్గొన్నారు.

మల్హర్: మండలంలోని తాడిచర్లలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం, వల్లెకుంటలో బీసీ సంఘం ఆధ్వర్యంలో జయశంకర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ కోసం జయశంకర్ చేసినటువంటి ఉద్యమానికి సంబంధించిన విషయాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ఇన్‌చార్జ్ విజయగిరి సమ్మయ్య, టీయూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలోజు సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ముడుతనపల్లి ప్రభాకర్, జిల్లా అధికార ప్రతినిధి రాజయ్య పాల్గొన్నారు.

కాళేశ్వరం: మహదేవపూర్ మండల టఫ్(తెలంగాణ ఉద్యమకారుల ఫోరం) ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని నిర్వహించారు. మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టఫ్ నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్ని పణంగా పెట్టాడని, ఆయన కృషితోనే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. టఫ్ మండల అధ్యక్షుడు సట్ల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి దేవేందర్, రాష్ట్ర అధికార ప్రతినిధి అయూబొద్దీన్, జిల్లా అధికార ప్రతినిధి అక్రముద్దీన్, సీనియర్ నాయకులు అన్కారి ప్రభాకర్, జాడిగట్టయ్య, అన్కారి ప్రకాశ్, మాజీ ఎంపీపీ రాణిబాయి, మాజీ జెడ్పీటీసీ అరుణశ్రీనివాస్, మాజీ సర్పంచ్ శ్రీపతిబాపు, మహాముత్తారం మండల అధ్యక్షుడు ఇంతియాజ్ బేగ్, రమేష్, అశోక్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.


మహదేవపూర్: జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


మల్హర్: తాడిచర్లలో..


కాళేశ్వరంలోని డంపింగ్‌యార్డులో వ్యర్థాలను తింటున్న పశువులు

ప్లాస్టిక్‌తో పశువులకు ప్రాణాంతకం!

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం పంచాయతీలోని డంపింగ్ యార్డులో వ్యర్థాలు, ప్లాస్టిక్ కవర్లు తింటూ పశువులు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నాయి. గ్రామంలో ఏర్పాటు చేసిన డంపింగ్‌యార్డులో చెత్తాచెదారంతో పాటు వ్యర్థాలు, ప్లాస్టిక్ కవర్లను పడేస్తున్నారు. దీంతో నోరులేని మూగజీవాలు వ్యర్థపదార్థాలతో పాటు ప్లాస్టిక్ కవర్లు తింటున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. పశువులకు డంపింగ్‌యార్డుతో ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇప్పటికే గ్రామంలో శ్వాసకోశ వ్యాధులు, జీర్ణసమస్యలతో పశువులు రోగాలబారిన పడుతున్నట్లు తెలిసింది. గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి వెంటనే డంపింగ్ యార్డు చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

సకాలంలో నిర్మాణాలు పూర్తిచేయాలి


పనులు ప్రారంభిస్తున్న అధికారులు

వాజేడు: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల ను లబ్ధిదారులు సకాలంలో పూర్తి చేయాలని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ కోరారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీకాంత నాయుడుతో కలిసి ఇంది రమ్మ ఇళ్లకు శనివారం ముగ్గు పోయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా సుమారు 800 ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. మండల అభివృద్ధికి మంత్రులు, కలెక్టర్ సహకారం అందిస్తున్నారని వివరించారు. ఇళ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేస్తేనే దశల వారీగా అకౌంట్లలో డబ్బులు జమ అవుతాయని వివరించారు.